

www.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం, 23 ఆగస్టు 2025 | 8 పేజీలు


### నీట మునిగింది నవ నగరాలు కాదు

# నవరత్నాల పార్టీ

- అమరావతిపై అక్కసెందుకు అని వైకాపాపై మంత్రి దుర్గేష్ ఆగ్రహం
- వరదలతో మునిగేది అమరావతి కాదు ప్రజా వ్యతిరేకతతో వైకాపా పార్టీ మునిగిందన్న మంత్రి దుర్గేష్
- పార్టీ నేతలు విడిచి వెళ్తుంటే కాపాడుకోలేని వైకాపా మునిగిపోయే నావ అని విమర్శ
- అమరావతి ప్రతిష్టతో ఆడుకుంటే మీకు భవిష్యత్‌లో 11 సీట్లు కూడా రావని హెచ్చరిక
- దమ్ముంటే రాజధానిలో పర్యటించి అమరావతి మునిగిపోయిందని నిరూపించాలని సవాల్



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** అమరావతి రాజధాని వరదల తాకిడికి మునిగిపోయిందని గత కొన్ని రోజులుగా వివిధ సామాజిక మాధ్యమాల్లో వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. వరదలతో మునిగేది అమరావతి కాదు సార్వత్రిక ఎన్నికల్లో, ఇటీవల జరిగిన ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకతతో వైకాపా పార్టీ మునిగిందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఆది నుండి అమరావతి రాజధానిపై అక్కసుతో ఉన్న వైకాపా నేతలు గతేడాది బుడమేరు వరదల ఫోటోలను, వీడియోలను చూపించి అమరావతి మునిగిందని ప్రజల్లో అపోహలు సృష్టించారు. గడిచిన ఐదేళ్లలో అమరావతిని ముంచేందుకు కుట్ర చేశారని గుర్తు చేశారు. ఐదేళ్ల జగన్ పాలనలో అమరావతిని నామరూపాల్లే కుండా చేయాలని ప్రయత్నించారు. అమరావతిని స్మశానంతో, ఎడారితో పోల్చి చెప్పారు. ఇవేవీ వర్కవుట్ కాకపోవడంతో తాజాగా కురుస్తున్న వర్షాలతో అమరావతి మునిగిపోయిందని పదే పదే విషం చిమ్ముతూ ఫేక్ ప్రచారం చేస్తున్నారు. ప్రజలను భయభ్రాంతులను చేసేలా కొండవీటివాగు, ప్రకాశం బ్యారేజీ గేట్లు పనిచేయడం లేదని, పొన్నూరు, విజయవాడ నగరాన్ని వరద నీరు ముంచెత్తనుందని తప్పుడు ప్రచారానికి తెరదీశారని విమర్శించారు. ఇది ఎంత వరకు సమంజమని

- తరువాయి 2లో..

## రైల్వే రిజర్వేషన్ కౌంటర్ తిరిగి ప్రారంభం

**- ఎంపి హరీష్ మాధుర్ వెల్లడి**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రైల్వే ప్రయాణికులకు అమలాపురంలో కౌంటర్ తిరిగి ప్రారంభించాలని ఎంపీ హరీష్ మాధుర్ కేంద్ర రైల్వేశాఖ మంత్రిఅశ్విని వైష్ణవికి వినతి పత్రం గతంలో అందించారు. ఈ మేరకు రైల్వే శాఖ నుండి అనుమతి ఇస్తున్నట్లు ఎంపి హరీష్ మాధుర్‌కు ఆయన తెలిపారు. త్వరలో రైల్వే రిజర్వేషను కౌంటర్‌ను ప్రారంభించనున్నట్లు ఎంపి తెలిపారు. ఈమెరకు రైల్వే శాఖ నుండి ఆదేశాలు వచ్చినట్లు ఎంపీ కార్యాలయ సిబ్బంది తెలిపారు.

### సమస్యల పరిష్కారమే

## ప్రజా దర్బార్ లక్ష్యం..

**- ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంప్‌కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే గారు ప్రజల వినతులు స్వీకరించి, ప్రతి సమస్యపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు

- తరువాయి 2లో..

## నాణ్యమైన విద్యను బోధించండి..

- వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వండి
- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి విద్యా ప్రమాణాలు పెంచాలని వెనుక పడిన పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యను బోధించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఏకలవ్య, ఏపీ ఆర్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు పాఠశాలలో కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులు చదువు గురించి తెలుసుకొని విద్యా ప్రమాణాలు పెంచాలని ఆదేశించారు. ప్రత్యేక శిక్షణ ద్వారా విద్యార్థులను మెరిట్ గా తయారు చేయాలన్నారు. ఈ యాడాది నుండి మాస్ కాఫీయింగ్‌కు అవకాశం లేదన్నారు. 10వ తరగతి విద్యార్థులు

- తరువాయి 2లో..

### సీఎం చంద్రబాబు నాయుడు

## పెద్దాపురం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగలి**



పెద్దాపురం,మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 23 పెద్దాపురం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. శుక్రవారం పెద్దాపురం లో జరుగుతున్న సీఎం పర్యటన ఏర్పాటులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అధికారులతో కలిసి పరిశీలించారు. తొలుత పెద్దాపురం 10వ వార్డులోని మ్యాజిక్ డ్రైన్‌ను పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులు, అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం హెలిప్యాడ్, స్టాల్స్ ఏర్పాటు, ప్రజా వేదిక వద్ద జరుగుతున్న పనులను జేసీరాహుల్ మీనా,ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, పెద్దాపురం ఎమ్మెల్యే చిన్నరాజప్ప,ముఖ్యమంత్రిపర్యటనలో కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసిపరిశీలించిఅధికారులతో చర్చించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..** స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్రస్థాయి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దాపురం పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు అన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. స్టాల్స్ సందర్శన, ప్రజావేదిక సభా కార్యక్రమం, సీఎం.. లబ్ధిదారులతో ఇంట్రక్షన్, లబ్ధిదారుల తరలింపు, భోజన కార్యక్రమాలు ఇతర అంశాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**శనివారం ఉదయం 11 గంటలకు పెద్దాపురం- జిరాగంపేట రోడ్డులో**

- తరువాయి 2లో..

## గోదావరి రెండో హెచ్చరిక కొనసాగుతోంది ..

- ధవళేశ్వరం వద్ద భారీ ప్రవాహం
- సాయంత్రం నుండి నీటి మట్టం తగ్గడం ప్రారంభం



**ఉభయగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద 22.08.2025న గోదావరి నీటి మట్టం పెరుగుతూ రెండో హెచ్చరిక కొనసాగుతుంది. మధ్యాహ్నం 2 గంటలకు గేజ్ స్థాయి 14.30 అడుగులు, పాండ్ లెవెల్ 15.03 మీటర్లు, కాల్వల ద్వారా 10,800 క్యూసెక్కులు విడుదల చేయగా, మిగులు జలాలు 13,57,119 క్యూసెక్కులుగా నమోదు

- తరువాయి 2లో..

# పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్

– రాజమహేంద్రవరంలో విస్తృత పర్యటన



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాజమహేంద్రవరం నగర పురోభివృద్ధికి ఓ సమగ్రమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ సూచించారు. శుక్రవారం సుమారు మూడు గంటలపాటు నగరంలో అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్, కమిషనర్ పి.ప్రశాంతితో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. తొలుత నారాయణపురంలోని గోదావరి పుష్కరాలు ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను సందర్శించారు. భవనంలోని మౌలిక సదుపాయాలతో పాటు కేరమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్, స్నూకర్ బిలియర్డ్స్, షూటింగ్, జిమ్ పరికరాలను పరిశీలించారు. వీలైనంత త్వరగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కాంచన నగర్లోని స్పోర్ట్స్ పార్కు, ఆల్ బ్యాంక్ కాలనీలోని యోగా పార్కులను సందర్శించారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని యోగా పార్కు పేరిట నగరంలో థీమ్ బేస్డ్ పార్కు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. స్థానిక రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లకు ఈపార్కులను అప్పగించడం ద్వారా నిర్వహణ సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.అలాగే పార్కులలో సేంద్రీయ వ్యర్థాల నిర్వహణకు, భూసారవంతాన్ని పెంచడానికి వర్మీ కంపోస్ట్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం జేఎన్ రోడ్డులోని స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్ పనులను పరిశీలించారు. నగరంలో ఇప్పటివరకు 23 కి.మీ. మేర స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్ లైన్లు ఉండగా, వాటికి అదనంగా మరో 10 కి.మీ. మేర నిర్మించవలసిన అవసరం ఉందని అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి కలెక్టర్ తీసుకువచ్చారు. ఆమేరకు సమగ్రమైన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డి పి ఆర్)రూపొందించి సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. హుకుంపేటలో నూతనంగా నిర్మిస్తున్న 50.6 మీణ సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సురేష్ కుమార్ సందర్శించారు. డిసెంబర్ లోపు ఈ సివరేజ్ ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటు లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నగరంలో బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగరంలో ముఖ్యమైన కూడళ్ళు, ప్రదేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించడానికి ప్రత్యేకమైన డస్ట్ బిన్లను ఏర్పాటు చేసి స్వచ్ఛందంగా ప్రజలు అందరూ ప్లాస్టిక్ వ్యర్థాలను ఆయా డస్ట్ బిన్లలో వేసేలా ప్రోత్సహించాలన్నారు. ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను మురుగు కాలవలలో వేయడం కారణంగా మురుగునీరు కిందకి వెళ్ళక వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాల్లో, సమీప ప్రాంతాలు ముంపుకు గురవుతాయన్నారు. దీంతో దోమలు పెరిగి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని వెల్లడించారు. కనుక ప్రజలందరూ వ్యర్థ పదార్థాలను కాలువలలో వేయకుండా చర్యలు చేపట్టాలన్నారు.

అనంతరం రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు పనులను పరిశీలించిన ఆయన గ్రీనరీకి నగరంలో అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వవలసిందిగా కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే స్లాటర్ హౌస్(కబేళా), గోకవరం బస్టాండ్ వద్ద మహిళా మార్ట్ ను ఆయన పరిశీలించారు. మహిళ మార్ట్ మెప్మా , స్వయం సహాయక సంఘాల చేసే ఉత్పత్తులకు ఒక వేదికగా అభివృద్ధి చేయాలని, ప్రజల్లో నమ్మకం పెంచేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకి ప్రత్యేక బ్రాండింగ్ కలుగ చేసే క్రమంలో అవని అనే పోర్టల్ ద్వారా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళా మార్ట్ ద్వారా అమ్మకాలు చేసే వస్తువులను డోర్ డెలివరీ సదుపాయం కల్పించడం పై దృష్టి సారించాలని తెలిపారు. అందుకోసం ర్యాపిడోతో అవగాహన ఒప్పందం కుదుర్చు కోవాలని సూచించారు. మెరుగైన సేవలు అందచేయడం ద్వారా మహిళా మార్ట్‌లు లాభదాయకంగా అభివృద్ధి చేయడం సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మార్ట్ స్వయం సహాయక సంఘాల మహిళలు ఆయనతో ఫోటో దిగడం జరిగింది.

ఈ సందర్భంగా అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జీ . శైలజవల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎస్ఈ ఎం.సీహెచ్ కోటేశ్వరరావు, జీ. పాండు రంగారావు, ఇతర మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు రాక కోసం భారీ ఏర్పాట్లు



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 23న పెద్దాపురం నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో సామర్లకోట పెద్దాపురం పట్టణాల్లో భారీ ఏర్పాట్లు చేపట్టారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. వివిధ శాఖల అధికారులు కూడా ఆయా ప్రాంతాలకు చేరుకుంటున్నారు. సామర్లకోట పెద్దాపురం ప్రధాన రహదారిలో లే అవుట్ వద్ద సభ వేదిక నిర్మాణ పనులను చేపట్టారు.

# నీట మునిగింది నవ నగరాలు కాదు నవరత్నాల పార్టీ

మొదటిపేజి తరువాయి

మంత్రి దుర్గేష్ వైసీపీని ప్రశ్నించారు. అమరావతి రాజధాని పరిధిలోని ప్రజల బాగోగులు వైకాపాకు పట్టవా అని నిలదీశారు. దమ్ముంటే రాజధానిలో స్వయంగా పర్యటించి ఎక్కడ అమరావతి మునిగిపోయిందో చూపించాలని సవాల్ విసిరారు. భవిష్యత్ లో కూడా వరదలు వస్తే రాజధాని ప్రాంతంపై ప్రభావంపడకుండా కొండవీడుఎత్తిపోతల పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు నిర్మించిన విషయం వైకాపా మర్చిపోయిందా అని మంత్రి దుర్గేష్ నిలదీశారు. అమరావతి అత్యంత అనువైన ప్రాంతమని, సురక్షితమైన ప్రాంతమని, ఎంత భారీ వర్షాలకు, వరదలకు కూడా మునగదు అని తెలిసి కూడా రాజకీయ స్వార్థంతో పొలాల్లో ఉన్న వర్షపు నీటిని జూమ్ చేసి రాజధాని మునిగిపోయిందని దుష్ప్రచారం చేస్తే ప్రజలు నమ్ముతారని భ్రమ పడుతున్నారా అని ప్రశ్నించారు. నవ్యాంధ్ర రాజధానిని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తే 11కే పరిమితం అయ్యారనే విషయం మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. అమరావతి మునిగిపోయిందన్న మీ కల కల్లలుగానే మిగిలిపోతుందన్నారు. మీరెలాగూ ప్రజల్లోకి రారు, కనీసం మీ నేతలనైనా పంపించి హైకోర్టు,శాసనసభ్యులు, మండలి సభ్యుల భవనాలకు వెళ్లే దారులు, సీడ్ యాక్సెస్ రోడ్డు,ఆలిండియా సర్వీస్ ఉద్యోగుల భవన సముదాయాలు, గ్రూప్ డీ ఉద్యోగుల భవనాల పరిసరాల్లో పర్యటించి వాస్తవం తెలుసుకోవాలని సూచించారు. అమరావతి ప్రతిష్టతో ఆడుకుంటే మీకు భవిష్యత్ లో 11 సీట్లు కూడా రావని హెచ్చరించారు. వైసీపీ హయాంలో రోడ్లు నరకానికి రహదారాలుగా మారాయని, అడుగడుగున గుంతలతో ప్రయాణీకులు రోడ్డెక్కాలంటే భయపడే పరిస్థితి ఉండేదని, కనీసం తట్టెడు మట్టి కూడా వేసిన పాపాన పోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లను నాగరికతను చిహ్నంగా భావించి తాత్కాలికంగా గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టి గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కు బాటలు వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. 40 శాతం ఓటు షేర్ వచ్చిందని చెప్పుకునే వైసీపీకి ప్రజల కష్టాలు పట్టవా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం లేని వైసీపీ సామాజిక మాధ్యమాల ద్వారా ఫేక్ ప్రచారం చేస్తుందన్నారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కూటమి కార్యకర్తలు ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తుంటే వైసీపీ చోద్యం చూస్తోందని, ఏసీల క్రింద కూర్చొని ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మండిపడ్డారు. పార్టీ నేతలు ఒక్కొక్కరు పార్టీని విడిచి వెళ్తుంటే కాపాడుకోలేని వైకాపా మునిగిపోయే నావ అని మంత్రి దుర్గేష్ ఘాటుగా విమర్శించారు. వరదల విషయంలో తప్పుడు కథనాలు, తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రత పూజలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** శ్రావణమాసం ప్రారంభ మైందంటే మొదటి శుక్రవారం నుండి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వ హించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. అయితే మొదట శుక్రవారం ఎంత ప్రాముఖ్యతగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారో ఆఖరి శుక్రవారం వరకు అంతే ప్రాముఖ్యతగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దానిలో భాగంగానే శుక్రవారం మహిళలు తమ తమ గృహాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా దేవాలయాలు మహిళా భక్తులతో కటకటలాడాయి. మహిళలు ఇతర ప్రాంతాలకు కూడా దేవాలయాలకు తరలి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో గ్రామాలలో మహిళా భక్తులతో సందడి నెలకొంది.

# నాణ్యమైన విద్యను బోధించండి

మొదటిపేజి తరువాయి

100% ఉత్తీర్ణత కావాలని మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. అలా కాని ఎడల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఏకలవ్య పాఠశాలలో త్రాగు నీటి సమస్య వివరించారు. ఏకలవ్య పాఠశాల నుండి అన్నం వార్చిన గంజి పంట పొలాలు కాలువలో వదలి వేయడం వల్ల దుర్వాసన వెధ జల్లి అక్కడ ప్రజలకు ఇబ్బంది కరంగా ఉందని, అలానే హైవే వెంబడి స్ట్రీట్ లైట్లు వెలగడం లేదని మండల టిడిపి అధ్యక్షులు, లబ్బర్తి ఎంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. జిల్లా కలెక్టర్ వెంట ఏటి డబ్ల్యూవో కృష్ణమోహన్, తాసిల్దార్ అల్లు సత్యనారాయణ, ఎస్ ఐ నరసింహమూర్తి, ఎంఈఓసత్యనారాయణ దొర, పాఠశాల ప్రిన్సిపల్స్ ఉన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడు పెద్దాపురం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు..

మొదటిపేజి తరువాయి

ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారన్నారు. అక్కడ నుంచి పెద్దాపురం 10వ వార్డులో మ్యాజిక్ డ్రైన్, స్వచ్ఛా రథాలను పరిశీలిస్తారని ఆయన తెలిపారు. అక్కడ ఉన్న స్టాల్స్‌ను పరిశీలించిన అనంతరం ప్రజా వేదిక ఇంకా చెప్పండి సభా కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అక్కడి నుంచి పూర్ణ కళ్యాణ మండపంలోని పార్టీ కేడర్‌తో సమావేశం అనంతరం అక్కడ నుంచి హెలిప్యాడ్‌కు చేరుకుని ఉండవల్లీకి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట డీఆర్వో వెంకటరావు, పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణి, డీపీవోరవికుమార్, పెద్దాపురంకమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, పెద్దాపురంతహసిల్దార్ సిహెచ్.వెంకట లక్ష్మి, ఎస్డీసీ జీజీహెచ్ ఎన్.శ్రీధర్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ దేవులా నాయక్, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి రెండో హెచ్చరిక కొనసాగుతోంది ..

మొదటిపేజి తరువాయి

అయ్యాయి.ఈ సమయంలో ప్రవాహం పెరుగుతున్న ధోరణిలో ఉంది. సాయంత్రం 4 గంటలకు కూడా గేజ్ స్థాయి 14.30 అడుగులుగానే కొనసాగి, పాండ్ లెవెల్ 15.03 మీటర్ల వద్ద నిలిచింది. కాల్వల ద్వారా 10,800 క్యూసెక్కులు విడుదల అవుతుండగా, మిగులు జలాలు 13,57,119 క్యూసెక్కులు ఉన్నాయి. ఈ సమయంలో కూడా ట్రెండ్ పెరుగుతున్న ధోరణిలోనే కొనసాగింది. రాత్రి 6 గంటలకు గేజ్ స్థాయి స్వల్పంగా తగ్గి 14.20 అడుగులకు చేరింది. పాండ్ లెవెల్ 15.00 మీటర్లు కాగా, కాల్వల ద్వారా 12,600 క్యూసెక్కులు విడుదల చేశారు. మిగులు జలాలు 13,51,272 క్యూసెక్కులుగా నమోదయ్యాయి. రాత్రి 7 గంటలకు గేజ్ స్థాయి స్వల్పంగా తగ్గి 14.20 అడుగులకు చేరింది. పాండ్ లెవెల్ 15.00 మీటర్లు కాగా, కాల్వల ద్వారా 12,600 క్యూసెక్కులు విడుదల చేశారు. మిగులు జలాలు 13,48,226 క్యూసెక్కులుగా నమోదయ్యాయి. ప్రస్తుత సమయంలో ప్రవాహం తగ్గుముఖం పట్టిన ధోరణిలో ఉంది.

# సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం..

మొదటిపేజి తరువాయి

తాగునీరు, రోడ్లు, విద్యుత్, హౌసింగ్,పెన్షన్లు,రేషన్ వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రతి వినతిని వేగంగా పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ ప్రజాదర్బార్‌లో 74 వినతులు వచ్చాయని ఎమ్మెల్యే బండారు తెలియజేసారు. వచ్చిన వినతులను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

# ‘గుర్తేడు’ను మండల కేంద్రంగా ప్రకటించాలి








**– సీఎం, డిప్యూటీ సీఎంకు టేకు ఆకుపై గిరిజనుల వినతి**

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ప్రస్తుతం వై.రామవరం మండలం పరిధిలో ఉన్న గుర్తేడును మండల కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించే వరకు ఉద్యమిస్తామని ఆ ప్రాంతానికి చెందిన గిరిజనులు పేర్కొన్నారు. వై రామవరం మండల కేంద్రం ఎగువ ప్రాంతంలోని గిరిజన గ్రామాలకు దూరంగా ఉండటం వలన కొత్త మండలం ఏర్పాటు చేయాలని పలు గ్రామాలకు చెందిన గిరిజనులు ఎప్పటినుంచో కోరుతున్నారు. అయితే గుర్తేడు కొత్త గిరిజన మండలం ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఇటీవల ప్రకటన చేయడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. అయితే కొత్త మండల కేంద్రం ఏర్పాటు విషయంలో వివాదం చెలరేగడంతో గిరిజనులు మరలా ఆందోళన బాట పట్టారు. వై. రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు, బొడ్డగండి, కానివాడ, దారగడ్డ, పాతకోట పంచాయతీల పరిధిలోని 59 గిరిజన గ్రామాలతో కొత్త మండలం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా బొడ్డగండి పంచాయతీ పరిధిలో ఉన్న డొంకరాయి మేజర్ పంచాయితీ కేంద్రంను కొత్త మండలం చేయాలని ఆ ప్రాంత ప్రజలు ఎప్పటినుండో ఆందోళన చేస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం గిరిజన గ్రామాలకు మేలు చేసే విధంగా పరిపాలన సౌలభ్యం కోసం గుర్తేడు కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో కొంతమంది రాజకీయంగా మండల కేంద్రాన్ని డొంకరాయికి మార్చాలని డిమాండ్ చేయడంపై గిరిజనులు మండిపడుతున్నారు. గుర్తేడు మండల కేంద్రంగా చేయాలని డిమాండ్ చేస్తూ గుర్తేడు, పాతకోట, దారగడ్డ, కానివాడ, బొడ్డగండి పంచాయతీల పరిధిలోని గిరిజన గ్రామాల ప్రజలు వేలాదిమంది నిరసన ప్రదర్శన చేసారు. గుర్తేడు మండల కేంద్రం చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంకు టేకు ఆకులపై వినతి పత్రాన్ని తయారుచేసి గిరిజనులు పంపించడం జరిగింది. వై.రామవరం మండల కేంద్రం తమ పంచాయతీలకు 150 కిలోమీటర్లు దూరంలో ఉండడం వల్ల ప్రజలు వారి పనులపై రాకపోకలు సాగించడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం, దీనిపై ఉన్నత అధికారులు సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగింది. అయితే భౌగోళికంగా గిరిజన గ్రామాలు, మండల కేంద్రం మధ్య దూరం ఎక్కువ కావడంతో గిరిజనులకు అధికారులను కలిసి వారి సమస్యలు చెప్పుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన మండలం ఆవశ్యకతను గుర్తించిన కూటమి ప్రభుత్వం కొత్త మండలం ఏర్పాటుపై ప్రకటన చేయడం జరిగింది. దీనిపై అభిప్రాయాలు సేకరించిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అధికారులు చెబుతున్నారు.

# బాపనమ్మ ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామంలో కొలువైన మాతృశ్రీ గడిబాపనమ్మ వారి సన్నిధిలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఆలయ అధికారి సత్యరమేష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ మెంబర్లు, చైర్మన్ కుంజం బాపన్నదొర, ఆలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయ అర్చకులు బత్తిన రామకోటేశ్వరరావు శ్రావణమాసం చివరి శుక్రవారం మహిళామూర్తులచే వరలక్ష్మి వ్రతాలు జరిపించారు. అనంతరం వ్రతం ఆచరించిన మహిళా మూర్తులకు అమ్మవారి ప్రసాదం లక్కీ డ్రా తీసి అమ్మవారి చీర, వెండి ప్రతిమ, గాజులు, పసుపు కుంకుమ విజేతకు అందించి, మిగిలినవారికి అమ్మవారి రూపు, పసుపు, కుంకుమ, గాజులు, రవిక అందించారు. ఈసందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.అనంత మోహన్, విశ్వహిందూ పరిషత్ జిల్లా సత్సంగ ప్రముఖ్ నల్లమిల్లి వేంకటరామారెడ్డి, విశ్వ హిందూ పరిషత్ రంపచోడవరం మండలం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నిత్యవసరాలు తక్షణమే పంపిణీ చేయాలి

**– కూనవరం మండలం శబరి బెల్టు గ్రామాలకు విద్యుత్ ప్రత్యామ్నాయాన్ని చూపాలి**

**– సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి.కిరణ్**

**చింతూరు,మేజర్‌న్యూస్ :** గత ఐదు రోజుల నుండి చింతూరు డివిజన్ 4మండలాల్లో వరదల వలన రహదారులు బంద్ అయి, అనేక గ్రామాల ప్రజలు నిత్యవసరాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రహదారులు బంద్ అయినా అన్ని గ్రామాలకు నిత్యవసరాలు పంపిణీ చేయాలని మరియు చిన్నపాటి వరదలకె కూనవరం మండలంలోని శబరి బెల్టు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతున్నదని తక్షణమే దానికి ప్రత్యామ్నాయ పరిష్కారం చూపాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి.కిరణ్ డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు చింతూరు పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి వరద ప్రభావంతో వి.ఆర్.పురం, కూనవరం, చింతూరు,ఎట్టపాక మండలాల్లో అనేకగ్రామాలురాకపోకలు బంద్అయి నిత్యవసరాలకు ఇబ్బంది పడుతున్నారని, ముంపు ప్రాంతాల్లో జిల్లా అధికారులు పర్యటిస్తున్న సందర్భంగా ప్రతి కుటుంబానికి 16 రకాల నిత్యవసరాలు, కొవ్వొత్తులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.




అవసరమైనచోట మర బోట్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు.వరదల సమయంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ రహదారులు వేయాలని గతం నుండి సూచించి నప్పటికీ అధికారులు ప్రభుత్వం స్పందించడం లేదని ఇప్పటికైనా ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. చిన్నపాటి వరదలకే కూనవరం మండలంలో కొన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతున్నదని గతం నుండి అక్కడ ప్రజలు కోరుతున్న ప్పటికీ అధికారుల చలనం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రత్యామ్నా య విద్యుత్తు లైన్‌లు ఏర్పాటుచేసి విద్యుత్ అంతరాయాన్ని అధిగమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, మండల నాయకులు పొడియం లక్ష్మణ్, కారం నాగేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న జగన్మోహిని కేశవ గోపాల స్వామివారి దేవస్థానం వద్ద శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు పూజా సామాగ్రితోపాటు శ్రీ అమ్మవారి రూపులు, గాజులు, జాకెట్ ముక్కలు, కంకణాలు ఉచితంగా అందించారు. పూజ అనం తరం ప్రసాద వితరణ అన్నదానం నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఈవో భాగవతుల వెంకట రమణమూర్తి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ పర్యటన విజయవంతం చేయాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** 25న కోనసీమ జిల్లాకు వస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ పర్యటన విజయవంతం చేయాలని, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ కార్యవర్గ సభ్యులు మానేపల్లి అయ్యాజీ వేమన కోరారు. శుక్రవారం మండలం బిజెపి కార్యకర్తల సమావేశం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శిష్టా సూర్య కుటుంబరావు ఇంటి వద్ద జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు, బిజెపి నాయకులు చేకూరి రమేష్ వర్మ, నందం శ్రీలక్ష్మి, ధూళిపాళ కామేశ్వరశాస్త్రి, శిష్టా సుబ్రహ్మణ్య విశ్వాస్, అల్లూరి కృష్ణంరాజు, బులుసు రవిశంకర్, జి.కనకరాజు, గోవిందు, దుళ్ళ త్రిమూర్తులు, వద్దిపర్తి రవికిరణ్, బోడపాటి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనజీవన స్రవంతిలోకి మావోయిస్టు సభ్యురాలు

**– వివరాలు వెల్లడించిన ఓఎస్ డి జగదీష్ ఆడహల్లి**




**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో చింతూరు పరిధిలో మావోయిస్టు పార్టీ సభ్యురాలు మడకం ఇడిమే లాగిపోవడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక పోలీస్ స్టేషన్లో రంపచోడవరం ఓఎస్‌డీ జగదీష్ ఆడహల్లి ఎదుట మావోయిస్టు పార్టీ సభ్యురాలు మడకం ఇడిమే లొంగిపోవడం జరిగింది. అనంతరం ఓఎస్‌డి జగదీష్ ఆడహల్లి మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం, సుకుమా జిల్లా, గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల దొరమాంగు గ్రామానికి చెందిన మడకం ఇడిమే 21 ఏళ్ల వయసులో మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షింపబడి దళంలో చేరిందని, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం దూలోడ్ వద్ద జులై 2024లో భద్రతద ళాలు, మావోయిస్టు ఎఫ్ ఘటనలో ఆమె పాల్గొనడం జరిగింది అని ఆయన తెలిపారు. గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలతో విసుకు చెంది జనజీవన స్రవంతిలో కలిసేందుకు మావోయిస్టులు ముందుకు వచ్చింది అని ఆయన తెలిపారు.

లొంగిపోయిన మావోయిస్టులకు వారిపై ఉన్న రివార్డు లక్ష రూపాయలను అందజేస్తామని అదేవిధంగా వారి పునరావాసానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తుందని ఓఎస్‌డి తెలిపారు. మావోయిస్టు ఉద్యమం బలహీనమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోతే ప్రభుత్వం ద్వారా వారికి తగిన సౌకర్యాలు అందజేస్తామని ఆయన తెలియజే శారు. ఈ కార్యక్రమంలో 212 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ దినేష్ కుమార్, 141 బెటాలియన్ ఇనస్పెక్టర్ టివి సుబ్బయ్య, 212 బెటాలియన్ సుబేధర్ మేజర్ ఎస్బి సింగ్, ఎటపాక ఎస్సై అప్పలరాజు, పోలీసు, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువులకృత్రిమ కొరతను సృష్టించి వాటిని అధిక ధరలకు అమ్మడం చట్టరీత్యా నేరం





**– జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించి వాటిని అధిక ధరలకు అమ్మడం చట్టరీ త్యా నేరమని, అటువంటివారిపై కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కే.అచ్చన్న నాయుడు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎరువుల కృత్రిమ కొరత సరఫరా అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని రకాల ఎరువులు రిక్వైర్మెంట్ 42 వేల మెట్రిక్ టన్నులు ఉండగా వీటిలో 32 వేల మెట్రిక్ టన్నులు సరఫరా కాబడిందని, 14 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. 3800 మెట్రిక్ టన్నులు యూరియా, డిఏపి 700 మెట్రిక్ టన్నులు, పొటాషియం 1000 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 7600 మెట్రిక్ టన్నులు, బాస్వరం 1200 మెట్రిక్ టన్నులు ఉందన్నారు. ఈ నెలలో 6,000 టన్నులు, సెప్టెంబర్ నెలలో 8,000 మెట్రిక్ టన్నుల ఎరువులు వస్తాయన్నారు. రబి సీజన్లో 71 వేలు జిల్లాకు సరఫరా అవకాశం ఉందన్నారు. ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించే ప్రైవేట్ డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. భారత ప్రభుత్వం నిత్యావసర వస్తువుల చట్టం, 1955 ప్రకారం ఎరువులను నిత్యావసర వస్తువుగా పరిగణిస్తుందన్నారు. ఈ చట్టం కింద, ఎవరైనా ఎరువుల నిల్వలను ఉద్దేశపూర్వకంగా దాచి, కృత్రిమ కొరత సృష్టించినా లేదా ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిఘా తనిఖీలు నిరంతరం వ్యవసాయ శాఖ అధికారులు, టాస్క్ ఫోర్స్ బృందాలు నిర్వహిస్తూ ఎరువుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ రైతాంగానికి ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందనీ, కాబట్టి ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. జిల్లాలో రైతు సేవా కేంద్రాల 68, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు 73లలో ఎరువులు విక్రయాలు తోపాటుగా ప్రైవేట్ డీలర్ల ద్వారా కూడా కొనసాగుతున్నాయన్నారు. రైతు సేవా కేంద్రాలు, పిఏసిఎస్ లలో ధరలు తక్కువగా ఉండడం ప్రైవేట్ డీలర్ల దగ్గర రవాణా చార్జీల పేరిట అధిక చార్జీలు వసూలు చేయడంతో రైతుల నుండి వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో గతంలో 50 : 50 నిష్పత్తిలో ప్రభుత్వ మార్క్‌ఫెడ్, ప్రైవేటు విక్రయాలు నిష్పత్తిలో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు తెచ్చిందని, ప్రస్తుతం 60 నిష్పత్తిలో మార్క్‌ఫెడ్ (ప్రభుత్వపరంగా) 40 నిష్పత్తిలో ప్రైవేట్‌వారి ద్వారా విక్రయాలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్క్ఫెడ్ ఏడి మంజుల, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా సహకార అధికారి రాధాకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళలను ప్రోత్సహిద్దాం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మన సంస్కృతిలో భాగమైన జానపద కళలను ప్రోత్సహిద్దామని జానపద గాయకుడు, శ్రీ నటరాజ నిలయ చర్మాచిత్ర అధ్యక్షులు టి.పవన్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ జానపద కళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానపద సాహిత్యం మన భారతీయులకు ఎంతో గర్వకారణమని అన్నారు.



గత కొన్ని ఏళ్లుగా ప్రాచీన జానపద కళారూపం తోలుబొమ్మలాట, హరికథలు, బుర్రకథలు, జానపద నాట్యం ఇలా పలు విద్యలను తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చామన్నారు. ఇటీవల ఈటీవీ నిర్వహించే జబర్దస్త్ కార్యక్రమంలో కూడా పాల్గొన్నామని పవన్ తెలిపారు. అనంతరం జానపద గేయాలను ఆలపించి తోలుబొమ్మలాట ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో పవన్ కుమార్ తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు,పి.ధర్మచంద్ర రాజు, ఎస్.శ్రీ నగేష్, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి పొదుపు అలవర్చుకోవాలి

**– విద్యార్థులకు జన్ ధన్ ఖాతాలు**
**– ఏపీజీవీబీ శాఖాధికారి నరసింహమూర్తి,**
**శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుంచి పొదుపు చేయడం అలవర్చుకోవాలని తద్వారా కుటుంబాలకు ఆసరాగా నిలుస్తారని ఏపీజీవీబీ సీతాపురం శాఖ అధికారి నరసింహమూర్తి, శ్రీ ఆదిత్య పాఠశాల డైరెక్టర్ వెంకట్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎట పాక మండలం సీతాపురం ఏపీజీవీబీ శాఖాధికారి ఆధ్వర్యంలో శు క్రవారం తోటపల్లి గ్రామంలో గల శ్రీ ఆదిత్య పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు జన్ ధన్ యోజన ఖాతాలపై అవగాహన కార్యక్రమం శు క్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆదిత్య పాఠశాల కరస్పాం డెంట్ వెంకట్, ఏపీజివిబి శాఖ అధికారి నరసింహమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా జీరో అకౌంట్ ఓపెన్ చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. ప్రతి విద్యార్థి, ఇతరులు సైతం విధిగా వ్యక్తిగత బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని సూచించారు. వెసులుబాటును బట్టి ఇంట్లో తల్లిదండ్రులు ఇచే నగదును చిల్లర ఖర్చులకు వృథా చేయకుండా జాగ్రత్త చేసుకొని, ఖాతాల్లో జమ చేసుకోవాలని, భవిష్యత్తులో వ్యక్తి గత అవసరాలకు తల్లిదండ్రులు మీద ఆధార పడాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ ఖాతాలు తెరిచేందుకు ఎటువంటి నగదు చెల్లించాల్సిన పనిలేదని, ఉచితంగా ఓపెన్ చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు కేవలం ఆధార్ కార్డు, రైస్ కార్డుతో పాటు రెండు ఫోటోలు వెంట తెచ్చుకోవాలన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ ఉచితంగా బ్యాంక్ అకౌంట్ తీసుకునే అవకాశం కల్పించిందని, అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఏపీజీవీబీ శాఖలో ఖాతా తెరవాలని వారు కోరారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం విస్తృత ప్రచారం చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఏపీజీవీబీ శాఖ పరిధిలోని, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు పేర్కొన్నారు. ముందుగా తల్లిదండ్రులు పిల్లలకు బ్యాంకుల్లో ఖాతాలు కలిగి ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఏజెన్సీలో అవగాహన పెంచేందుకు శాఖ సిబ్బంది ప్రచారం చేస్తున్నారన్నారు. మైనర్ అకౌంట్లు ఏ విధంగా ఓపెన్ చేస్తారో వివరించారు. మారుమూల గ్రామాల్లో సైతం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మిత్ర లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు ఖాసీం, వరలక్ష్మి, నాగేంద్రమ్మ, ప్రసన్న, జయంతి, వెంకటలక్ష్మి, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి


**– సీఐ విద్యాసాగర్**



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** వినాయక ఉత్సవాలను శాంతియు తంగా జరుపుకోవాలి అని సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఎస్సై రాము లు అన్నారు. శుక్రవారం మండలంలోని ర్యాలీ గ్రామంలో ఉత్స వాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని లేకపోతే అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని, వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు రాష్ట్ర పోలీసుల సింగిల్ విండో పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలని, నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు, శాంతిభద్రతలకు భంగం కలగకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. విభేదాలు తలెత్తకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ పెద్దలకు, వినాయకుడి జాతర చేసే కమిటీకి పోలీసులు సూచిస్తున్నారు. అలాగే వినాయకుని ఊరేగింపులో హీరోల ఫ్లెక్సీలు పట్టుకుని అలజడి రేపడం మరొకరు మనోభావాలు కించపరిచేలా డీజేలు సౌండ్ సిస్టం భారీగా పెట్టి పాటలు వేయడం అలాంటివి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు.నడుచుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరించినవారిపై సీసీ కెమెరాలు పరిశీలించి ఎవరైతే గొడవలు సృష్టిస్తూ అల్లర్లు చేస్తున్నారో, అటువంటి వారిని గుర్తించి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రౌడీ షీటర్ ఓపెన్ చేసి వారిని జైల్లో వేయడం జరుగుతుందని సీఐ విద్యాసాగర్ హెచ్చరించారు. రాత్రివేళ కమిటీ సభ్యులు జాగ్రత్తలు వహించాలని, వినాయకుని నిమగ్నం చేసేముందు సంబంధిత రూట్ మ్యాపును పోలీసువారికి ముందే తెలియచేయాలన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఊరేగింపులో డీజే శబ్దాలు అశ్లీల డ్యాన్సులు నిర్వహించకూడదన్నారు. ఈ కార్యక్రమ ంలో మహిళ పోలీసులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కన్నబాబును పరామర్శించిన పలువురు ప్రజా ప్రతినిధులు

**– కురసాల సత్యనారాయణ చిత్రపటానికి నివాళి అర్పించిన పలువురు**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డిసిసిబి చైర్మన్ జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, సీనియర్ పొలిటీషియన్ మారిశెట్టి రాఘవయ్య, సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ కన్నబాబు నివాసానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురసాల సత్యనారాయణ అందరితోనూ సన్నిహితంగా ఉంటూ ఒక పెద్ద దిక్కుగా ఉండేవారని అలాంటి పెద్దాయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. కన్నబాబు, వారి సోదరుడు కళ్యాణ్ కృష్ణకు ధైర్యం చెప్పారు.

## 100 పడకల ఆసుపత్రి అప్‌గ్రేడ్ పట్ల టిడిపి హర్షం

**– స్వీట్లు పంచిన టిడి పి మండల అధ్యక్షులు జమాల్ ఖాన్**



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా టిడిపి ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేయటం పట్ల టిడిపి మండల అధ్యక్షులు యండి జమాల్ ఖాన్, సీనియర్ నాయకులు ఎం.డి. జహంగీర్ హర్షం వ్యక్తం చేశారు. ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి కోటిరెడ్డికి స్వీట్‌లను తినిపించి హర్షం వ్యక్తం చేశారు. చింతూరు ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడంలో కీలకపాత్ర వహించిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఆమె భర్త మఠం భాస్కర్ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరణం లక్ష్మణ్, మార్కెట్ కమిటీ సభ్యులు పి.సాల్మన్ రాజు, ట్రస్ట్ సభ్యులు ఎస్.కే.రియాజ్, అజీజ్, యాకుబ్ పాషా, ఎస్.కే.జానీ పాల్గొన్నారు.

# భూమి హక్కులను నిర్ధారించడానికి, ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియే స్వామిత్వ సర్వే





**– జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** గ్రామాలలో నివసించే ప్రజలకు వారి భూమి హక్కులను నిర్ధారించడానికి, గ్రామ సరిహద్దుల ను గుర్తించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియే స్వామిత్వ సర్వే అని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రెండో దశ స్వామిత్వ సర్వే 29 ఆవాసాలలో జరుగుతున్న ప్రక్రియపై డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యద ర్శులు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు తో జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె గ్రౌండ్ ట్రూథింగ్, గ్రౌండ్ వాల్యుయేషన్, డేటా ఆధారంగా రోవర్ పాయింట్లు గుర్తింపు వ్యక్తరైజేషన్ దశలను గూర్చి విశదీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆస్తులకు డిజిటల్ రికార్డులు సృష్టించడం ద్వారా ఆస్తి రికార్డులపై స్పష్టత వస్తుందన్నారు. ఈ సర్వే ద్వారా, గ్రామీణ ప్రాంతాల్లోని భూములకు, ఆస్తులకు సంబంధించిన రికార్డులు కచ్చితంగా తయారవుతాయనీ, దీనివల్ల ఆస్తి హక్కుల విషయంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ఉంటాయన్నారు. ఆస్తికి సంబంధించిన స్పష్టమైన రికార్డులు ఉన్నప్పుడు, వాటిని హామీగా పెట్టి బ్యాంకుల నుండి రుణాలు పొందడం చాలా సులభం అవుతుందన్నారు. ఆస్తులకు చట్టబద్ధత లభించడం వల్ల, వాటిని అమ్మడం, కొనడం లేదా పెట్టుబడులు పెట్టడం వంటి ఆర్థిక కార్య కలాపాలు పెరుగుతాయన్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. ప్రభుత్వాలు భూమి సంబంధిత పథకాలను, ముఖ్యంగా భూసేకరణకు సంబంధించిన వాటిని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ రికార్డులు ఉపయోగ పడతాయన్నారు. స్థానిక సంస్థలు ఆస్తి పన్నులను కచ్చితంగా వసూలు చేయడానికి ఈ రికార్డులు సహాయపడతాయన్నారు. సంక్షిప్తంగా చెప్పాలంటే, స్వామిత్వ సర్వే గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్తి యజ మానులకు ఒక డిజిటల్ గుర్తింపును ఇచ్చి, వారి ఆస్తికి చట్టబద్ధమైన విలువను పెంచుతుందన్నారు. గ్రామాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకువస్తుందన్నారు. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ, సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ విభాగం, పంచాయతీ రాజ్ విభాగం వంటి వివిధ ప్రభుత్వ సంస్థల సమన్వయంతో సర్వే కొనసాగుతోందన్నారు. ఈ సర్వేలో అత్యంత కీలకమైన భాగం డ్రోన్ల వాడకం. డ్రోన్లు గ్రామంలోని ప్రతి ఆస్తిని, దాని సరిహద్దులను ఖచ్చితంగా మ్యాపింగ్ చేస్తాయనీ, ఇది సాంప్రదాయ సర్వే పద్ధతుల కంటే వేగంగా, చాలా ఖచ్చితంగా ఉంటుందన్నారు. డ్రోన్ సర్వే ద్వారా ప్రతి ఆస్తి యొక్క డిజిటల్ మ్యాప్ తయారవుతుందన్నారు. డ్రోన్ సర్వే పూర్తయిన తర్వాత, ఆ డిజిటల్ మ్యాప్‌ను గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజల సమక్షంలో తనిఖీ చేస్తారనీ, ఎవరికైనా తమ ఆస్తి సరిహద్దుల గురించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని ఈ దశలో తెలియజేయవచ్చు నన్నారు. ఈ ప్రక్రియ ఆస్తి వివాదాలను తగ్గించడానికి పూర్తిగా సహాయపడుతుందన్నారు. అన్ని అభ్యంతరాలు పరిష్కరించబడిన తర్వాత, ప్రభుత్వం ప్రతి ఆస్తి యజమానికి ఒక ఆస్తి కార్డును జారి చేస్తుందన్నారు. ఈ కార్డులో ఆస్తికి సంబంధించిన పూర్తి వివరాలు, యజమాని పేరు, సర్వే నంబర్, ఆస్తి విస్తీర్ణం వంటివి ఉంటాయ న్నారు. ఈ కార్డు ఒక చట్టబద్ధమైన యాజమాన్య పత్రంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శాంత లక్ష్మీ, డిఎల్‌డివో లు రాజేశ్వరరావు, త్రినాధరావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వరద పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే గిడ్డి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని వరద ప్రభావిత పరిస్థితిని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. అయినవిల్లి లంకలోగల ఎదురుబిడిం కాజ్వేలో నాటు పడవల ప్రయాణికుల భద్రతను పాటించాలన్నారు. వరద విషయంపై శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అవసరమైన బోట్లను లైఫ్ జాకెట్లను అందుబాటులో ఉంచినట్టు మత్స్య శాఖ అధికారి బి.హేమానంద్ కుమార్ తెలిపారు. అలాగే పడవలు లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలియజేశారు. మెడికల్ క్యాంపును సందర్శించి ఏంటి స్నేక్ వెనమ్ అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సలాది బుచ్చిరాజు, కాకర బాబ్జి, పి.గన్నవరం నియోజకవర్గ లీగల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్, కోరపు ఈశ్వరరావు, కుప్పాల రాంబాబు, విల్ల గోపి, అంబటి రాజు, తాసిల్దార్ విద్యాపతి, ఎంపీడీవో సరోవర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావం తగ్గేవరకూ అప్రమత్తంగా ఉండాలి

**– డిఆర్ఓ కొత్త మాధవి**

**అల్లవరం,మేజర్‌న్యూస్ :** వరద ప్రభావం తగ్గేవరకూ అప్రమత్తంగా ఉండాలని డిఆర్ఓ కొత్త మాధవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని పల్లిపాలెం బోడసకుర్రు గ్రామాలలోని వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి వరద ఎక్కువైతే సహాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధం కావాలన్నారు. వరద తాజా పరిస్థితిపై స్థానిక అధికారులతో సమీక్షించారు. గోదావరి వరద ప్రభావం తగ్గే వరకు అధికారులు అంతా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. వరద తాజా పరిస్థితిపై రెవిన్యూ, విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, ఫిషరీస్, ఐసిడియస్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. 8, 9 నెలల గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ, సిహెచ్సి లకు తరలించాలని, ఒక్క గర్భిణీ కూడా ఇంటి వద్ద ఉండకుండా మరొక సారి పరిశీలన చేసుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసాను ఇచ్చారు. విద్యుత్తు సరఫరా, నిత్యవసరాలు, సహాయక భద్రత చర్యల కొరకు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఫీవర్ సర్వే ముమ్మరంగా సాగుతుందన్నారు. నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాద న్నారు. ముంపు



బారినపడిన కాజువేలు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు. ముంపు ప్రాంత వాసులకు రక్షిత మంచి నీటి సరఫరాలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇప్పటికే మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆయా నివాస ప్రాంతాల రేషన్ దుకాణాలలో సిద్ధంగా ఉంచామన్నారు. పల్లిపాలెంలో రేషన్ డిపోను సందర్శించి నిల్వలను పరిశీలించారు. వరద హెచ్చరికలకు అనుగుణంగా వరద పరిస్థితిపై స్థానిక బృందాలు సహాయక చర్యలు చేపడతాయన్నరు. ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, స్థానిక అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరసింహారావు, అదనపు డిఎం అండ్ హెచ్ఓ సిహెచ్. వి.భరత లక్ష్మి, వైద్యులు డాక్టర్ స్పందన, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో మల్లిబాబుకు అస్వస్థత



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు పెద్దాపురం పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు అస్వస్థతకు గురయ్యారు. సామర్లకోట బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండగా కళ్ళు తిరిగిపోకపోయారు. సామర్లకోట రెవిన్యూ సిబ్బంది ఆయనను హుటాహుటిన సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆర్డిఓ మల్లిబాబుకు చికిత్స అందిస్తున్నారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి వకుల మాత అన్నదాన భవన నిర్మాణానికి శుక్రవారం తాడేపల్లిగూడెం మండలం, నందమూరుకు చెందిన వద్ది సాయి వెంకట రమణ, పద్మావతి దంపతులు రూ.50,116లు; రావులపాలెం మండలం,వెదిరేశ్వరంకు చెందిన రావూరి వెంకట త్రిమూర్తులు నాగమణి దంపతులు రూ.25,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

# అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో హృదయ అవగాహన సదస్సు



కాకినాడ, మేజర్ న్యూస్ : అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో, సరోవర్ పోర్టికో, కాకినాడ సహకారంతో శుక్రవారం హృదయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు అలై. యాళ్ళ రత్నారావు అధ్యక్షత వహించారు. తన ప్రసంగంలో, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు, ముఖ్యంగా ఆరోగ్య అవగాహనపై శరవణ క్లబ్ ఎల్లప్పుడూ ముందుండి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ముఖ్య అతిథి, డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై. పెంకే గోవిందరాజు, ఈ కార్యక్రమాన్ని అభినందించి, ఆరోగ్య సంరక్షణలో ముందస్తు జాగ్రత్తలు ఎంత ముఖ్యమో వివరించారు. అలయన్స్ క్లబ్బులు ప్రజా సేవలో చేస్తున్న కృషిని ప్రశంసించారు. గౌరవ అతిథి, డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ అలై. పెంకే శివకుమార్, ఈ అవగాహన కార్యక్రమాలు ప్రజలలో ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవరచుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు.క్లబ్ ఎక్స్‌టెన్షన్ చైర్మన్ అలై. దిలీప్ కుమార్ సధనాని, సభ్యుల చురుకైన పాల్గొనడం ప్రశంసించి, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఫెసిలిటేటర్ అలై. డా. డి.వి.వి. సత్యనారాయణ, రిటైర్డ్ డిప్యూటీ సివిల్ సర్జన్, తన ప్రసంగంలో హృదయం ఎలా పనిచేస్తుందో, రక్త ప్రసరణ విధానం, వాల్వ్‌లు మరియు పంపింగ్ వ్యవస్థ గురించి విపులంగా వివరించారు. అలాగే సమతుల్య ఆహారం, నిత్య వ్యాయామం, మానసిక ఒత్తిడి నియంత్రణ హృదయ రోగాలను నివారించడంలో ఎంత కీలకమో, నియమిత ఆరోగ్య పరీక్షలు హృదయ సంబంధిత వ్యాధులను తొలిదశలో గుర్తించడానికి ఎంత అవసరమో చెప్పారు. అలాగే ధూమపానం, మద్యపానం, జంక్ ఫుడ్ వంటివి హృదయాన్ని నిశ్శబ్దంగా దెబ్బతీస్తాయని సభ్యులకు హెచ్చరికలు ఇచ్చారు.క్లబ్ సభ్యులు అలై. కుడిపూడి వెంకటేశ్వరరావు, అలై. ఏ.భాస్కరరావు, అలై. డి.ఎల్. శాస్త్రి, అలై. కే.శ్రీలక్ష్మి, అలై. కేదారశెట్టి శ్రీదేవి, కేదారశెట్టి శ్రీను, అలై. మల్లాది మనోహర్ వర్మ, అలై. మల్లాది ఈశ్వరి, అలై. దామిశెట్టి శ్రీనివాసరావు, అలై. దులిపూడి రామకృష్ణ, అలై. పడల సూర్యనారాయణ రెడ్డి, అలై. చిట్టూరి వీరవర ప్రసాద్ హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు ఉచితంగా పంపిణీ**

**- వశిష్ట వినియోగదారుల సంఘం తరపున మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని అవగాహన కార్యక్రమాలు**

**పెరవలి, మేజన్ న్యూస్ :** రాబోయే వినాయక చవితిని ప్రజలందరూ పర్యావరణహితంగా ప్రమాద రహితంగా జరుపుకోవాలని ఆగస్టు 27వ తేదీ బుధవారం మన దేశ ప్రజలంతా ఆనందోత్సహాలతో జరుపుకునే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులందరూ తమ తమ ఇల్లల్లో, కూడళ్ళలో, ఆలయాలలో జరుపుకునే వినాయక పూజకు అందరూ మట్టివినాయక ప్రతిమలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలి అని పెరవలి మండలం లైన్స్ క్లబ్ సెక్రటరీ, వశిష్ట వినియోదారుల సంఘం పెరవలి మండలం అధ్యక్షులు సలాది ఉదయభాస్కరరావు కోరారు. ఆగస్టు 26వ తేదీ మంగళవారం సాయంత్రం పెరవలి సెంటర్లో పెరవలి మండలం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దేవరపు వెంకటరాయుడు ఆర్థిక సహాయంతో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తామని ఉదయ భాస్కరరావు అన్నారు. మనం చేసే పూజలవల్ల మనకు మన తోటివారికి, సమాజానికి కూడా మేలు కలిగినప్పుడే భక్తి,ముక్తి, ఆనందం అని, ఆడంబరాలకు పోయి ప్రకృతికి హాని కలిగించే ఖరీదైన రంగు రంగుల పాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు వినియోగించి పర్యావరణానికి హాని చేయవద్దు అని ఉదయ భాస్కరరావు కోరారు.



నీటిలో త్వరితముగా కరిగిపోయే మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని ఇతర పదార్థాలతో చేసినవిగ్రహాలు వినియోగించి మన భావితరాలకు ముప్పు కొనితేవడం మంచిది కాదని, పర్యావరణ సంబంధమైన వినాయక చవితి పర్యావరణహితంగా జరిపి ప్రకృతిని కాపాడాలి అన్నారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరు బాధ్యతతో ఈ విషయమై శ్రద్ధ వహించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయంపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు పెరవలి మండలం లైన్స్ క్లబ్ మరియు వశిష్ట వినియోగదారుల సంఘం పెరవలి మండలం ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నామని వినాయక చవితి ముందు రోజు వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. యువత స్వచ్ఛంద సంస్థలు, నాయకులు మట్టి వినాయక ప్రతిమలు వినియోగించే విధంగా ప్రజలలో అవగాహన కల్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సలాది ఉదయభాస్కరరావు కోరారు.

# గణేష్ మండపాలు, విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి

**- డిఎస్పీ సాయి ప్రశాంత్**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ గ్రామాలలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి అన్ని మతాల పెద్దలు, ఉత్సవ కమిటీలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని రంపచోడవరం డిఎస్పీ జి..సాయి ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు. మరికొద్ది రోజుల్లో జరగనున్న గణేష్ ఉత్సవాలు నేపథ్యంలో రంపచోడవరంలో అన్ని మతాల పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీసులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ సాయి ప్రశాంత్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ అమిత్ బర్దర్ అదేశాలు మేరకు వినాయక చవితి వేడుకలు నిర్వహణలో ఎటువంటి లోపాలు జరగకుండా సహకరించాలని కోరారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలు ఆనందోత్సాహంగా, ప్రశాంతంగా జరుపుకోవడానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి కట్టుబడి ఉండాలన్నారు. అందువల్ల ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు అందరు కలసి పోలీసులకు సహకరించి, వినాయక చవితి వేడుకలను సురక్షితంగా ప్రజా శాంతికి భంగం కలగకుండా ప్రశాంతంగా జరుపుకోవడానికి సింగిల్ విండో సిస్టాన్ని ఉపయోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ముందస్తు పోలీసు అనుమతితో వినాయక మండపాలు ఏర్పాటు చేయాలని, అలాగే గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ (https://ganeshutsav.nెt) సందర్శించి అవసరమైన అనుమతులు పొందడానికి ఈనెల 23వ తేది నుండి ఎటువంటి రుసుములు చెల్లించకుండానే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనుమతి పొందిన తరువాతే విగ్రహాలు నిలుపుకోవడం తదితర కార్యక్రమాలు జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. గణేష్ ఉత్సవాలకు దరఖాస్తు చేసిన తర్వాత ఆయా ప్రదేశాలు పోలీసులు తనిఖీ చేసి, ఎన్‌ఓసి, క్యూఆర్ కోడ్ ఇస్తారని తెలిపారు. ఈ సమావేశంలో రంపచోడవరం సిఐ సన్యాసి నాయుడు, అడిషనల్ ఎస్ఐ భూషణం తదితరులు పాల్గొన్నారు.

# రహదారులు బంద్ అయిన అన్ని గ్రామాలకు అన్ని రకాల నిత్యవసరాలు తక్షణమే పంపిణీ

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి.కిరణ్**

**కూనవరం, మేజర్ న్యూస్ :** ఐదు రోజుల నుండి చింతూరు డివిజన్ 4 మండలాల్లో వరదల వలన రహదారులు బంద్ అయి అనేక గ్రామాల ప్రజలు నిత్యవసరాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రహదారులు బంద్ అయినా అన్ని గ్రామాలకు నిత్యవసరాలు పంపిణీ చేయాలని మరియు చిన్న పాటి వరదలకె కూనవరం మండలంలోని శబరి బెల్టు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతున్నదని తక్షణమే దానికి ప్రత్యామ్నాయ పరిష్కారం చూపాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి కిరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం చింతూరు పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి వరద ప్రభావంతో వి ఆర్ పురం,కూనవరం, చింతూరు, ఎట్టపాక మండలాల్లో అనేక గ్రామాలు రాకపోకలు బంద్ అయి నిత్యవసరాలకు ఇబ్బంది పడుతున్నారని, ముంపు ప్రాంతాల్లో జిల్లా అధికారులు పర్యటిస్తున్న సందర్భంగా ప్రతి కుటుంబానికి 16 రకాల నిత్యవసరాలు, కొవ్వొత్తులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైన చోట మరో బొట్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. వరదల సమయంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ రహదారులు వేయాలని గతం నుండి సూచించినప్పటికీ అధికారులు ప్రభుత్వం స్పందించడం లేదని ఇప్పటికైనా ప్రత్యామ్నాయ




రహదారుల నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. చిన్నపాటి వరదలకే కూనవరం మండలంలో కొన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతున్నదని గతం నుండి అక్కడ ప్రజలు కోరుతున్నప్పటికీ అధికారుల చలనం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయ విద్యుత్తు లైన్ లు ఏర్పాటుచేసి విద్యుత్ అంతరాయాన్ని అధిగమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్ మండల నాయకులు పొడియం లక్ష్మణ్, కారం నాగేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో ఇంజినీర్ నుండి ఎంట్రప్రెన్యూర్ వరకు పూర్వ విద్యార్థుల సదస్సు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "ఇంజినీర్ నుండి ఎంట్రప్రెన్యూర్ వరకు: పూర్వ విద్యార్థుల అనుభవాలు మరియు మార్గదర్శకాలు" అనే అలుమిని ఇంటరాక్షన్ కార్యక్రమం మూడవ మరియు నాల్గవ సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహించామని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో

2013 బ్యాచ్ పూర్వ విద్యార్థి, హైదరాబాద్‌లోని శ్రీ షణ్ముఖ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంజనీర్ ఎ. మురళీధర్ ముఖ్య అతిథిగా విద్యార్థులతో సంభాషిస్తూ కెరీర్ పురోగతి, స్టార్టప్ అవకాశాలు, నిర్మాణ సామగ్రి సరఫరా మరియు పరికరాల నిర్వహణలో ఉన్న అవకాశాలపై విలువైన సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమాన్ని సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శివ కుమార్ సమన్వయం చేశారు. విభాగాధిపతి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, విద్యార్థులను ప్రేరేపించి నందు పూర్వ విద్యార్థిఎ. మురళీధర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమానికి మద్దతు అందిస్తున్న యూనివర్సిటీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులు వ్యాపార ఆరంభాన్ని (ఎంట్రప్రెన్యూర్షిప్) ఒక సాధ్యమైన కెరీర్ మార్గంగా పరిశీలించేందుకు ప్రేరణనిచ్చింది అని విద్యార్థులు సంతృప్తి వ్యక్తపరిచారు.

## నాపై అసత్య ఆరోపణలు చేయకండి ఎమ్మెల్యే గారు..!

**- మాజీ మంత్రి తోట నరసింహం**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రాజపాలెం-రామవరం గ్రామాల మధ్య రహదారిపై మాజీ మంత్రి తోట నరసింహంకు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు మాటల యుద్ధం తారా స్థాయికి చేరింది. బుధవారం మాజీ మంత్రి తోట నరసింహం నిర్వహించిన ధర్నాలో మాట్లాడిన మాటలను ఎమ్మెల్యే నెహ్రూ వక్రీకరించారని మీడియాకు తెలియజేశారు. ఇటువంటి అసత్య ఆరోపణలు చేయడం మంచిది కాదని ఎమ్మెల్యేకు నరసింహ సూచించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రహదారి పనులు జరగలేదు అని నేను అనలేదు, అప్పటి నాయకులు వల్ల రహదారి ఆగిపోయింది అన్నానే తప్ప అప్పటి ప్రభుత్వాన్ని అనలేదు. కానీ ఆ రోజు జరిగిన ర్యాలీలో నేను అన్న మాటలను వక్రీకరించి మీరు తప్పుడుగా ప్రచారం చేసినంత మాత్రాన నా విలువ ఏమి తగ్గిపోదు అని నరసింహం అన్నారు. నేను ఎమ్మెల్యేను పక్కనపెట్టి నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించి కూడా రహదారిని పూర్తి చేయలేకపోయానని మీరు ప్రశ్నించారు. కానీ నేను నియోజకవర్గ ఇన్చార్జిగా కేవలం ఒక నెల రోజులు మాత్రమే ఉన్నానని నెల రోజుల్లో ఎన్ని కోట్ల రూపాయల పనులు చేయగలమా అని నెహ్రూను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తగ్గుతున్న గోదావరి, శాంతించిన శబరి

**- ఊపిరి పీల్చుకున్న అధికారులు**



**చింతూరు, మేజర్ న్యూస్ :** భద్రాచలంలో గురువారం రాత్రి 51.9 అడుగులకు చేరుకోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం ఉదయం నుండి భద్రాచలం వద్ద గోదావరి తగ్గుముఖం పట్టడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గోదావరి ఎదురు పోటుతో శబరి నది గురువారం రాత్రి 39 అడుగులకు చేరుకుంది. శుక్రవారం ఉదయం నుండి తగ్గుముఖం పట్టింది. అప్రమత్తమైన పంచాయతీరాజ్ శాఖ డీఎల్పిఓ, ఎండిఓ శ్రీనివాస్ దొర ఆదేశాల మేరకు చింతూరు గ్రామపంచాయతీ సెక్రటరీ చిచ్చడి గంగరాజు పారిశుద్ధ్య కార్మికులతో ముంపుకి గురైనటువంటి వ్యర్థాలను తొలగించి వీధులలో బ్లీచింగ్ చల్లించారు. వరదల వల్ల దోమలు పెరగడంతో దోమల నివారణకై స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యవస్థాపకులుగా మారాలి




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలేశ్వరం ప్రిన్సిపల్ డాక్టర్ సునీత ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉచితర శిక్ష అభియాన్ పథకంలో భాగంగా 2025 నేషనల్ వర్క్ షాప్‌ను హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జాతీయ స్థాయి నుండి వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు రిసోర్స్ పర్సన్స్‌గా హాజరయ్యారు. జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ఆన్లైన్‌లో ఈ సమావేశంలో హాజరై విద్యార్థులకు అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కీనోట్ స్పీకర్గా ప్రొఫెసర్ బల్ల అప్పారావు రిటైర్డ్ ప్రొఫెసర్ ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నం హాజరై జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలు, నైపుణ్య శిక్షణ విషయాల్లో ప్రభుత్వ సహాయ సహకారాలు వంటి అంశాలను విద్యార్థులతో చర్చించారు. వీరితోపాటు డా. అలోక్ కుమార్ న్యూ ఢిల్లీ , ప్రొఫెసర్ వరప్రసాద్ విశాఖపట్నం, అనంతరావు మహారాష్ట్ర, అనిరుద్ సిస్ట కాకినాడ, హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యవస్థాపకులుగా ఏవిధంగా ఏదగాలి అనే విషయాలపై విశదీకరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వాటికి పదును పెట్టి వ్యాపార రంగంలో అడుగు పెట్టి తద్వారా విజయాలను సాధించాలని, బ్యాంకింగ్ రంగం అందిస్తున్న సహాయ సహకారాలను అందుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. వ్యాపార పెట్టుబడుకు పేదరికం అడ్డం కాకూడదని తన ఆలోచనలు అమలు చేయడానికి బ్యాంకింగ్, ప్రభుత్వ రంగాల నుండి సహాయ సహకారాలు, సంబంధిత పథకాల గురించి తెలియజేశారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ పద్ధతిలో జరిగిన ఈ వర్క్ షాప్ కు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, పి జి కళాశాల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రీన్ స్టార్టప్ అనే అంశంపై జరిగిన పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటీషన్ కు అనేకమంది విద్యార్థులు తమ పోస్టర్స్ ను సమర్పించడం జరిగింది. ఈ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి 5000 రూపాయలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలేశ్వరం విద్యార్థులు సత్య భార్గవి, పరిమళ కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతి 3000 రూపాయలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జగ్గంపేట విద్యార్థులు తృతీయ బహుమతి 2000 రూపాయలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల తుని విద్యార్థులు వైష్ణవి కైవసం చేసుకున్నారు.

ఈ కార్యక్రమానికి జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి చెన్నారావు హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ కళాశాలకు సంబంధించిన అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం వర్క్ షాప్ కన్వీనర్ లు డా. ప్రయాగ మూర్తి ప్రగడ, సురేష్ ఆర్గనైజర్లు వెంకటేశ్వర రావు,రామారావు, సభ్యులు డా. మదిన సాహెబ్ షేక్, డా. శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీర భద్రరావు, బంగారాజు, కుమారి మేరీ రోసిలిన, పుష్ప, సతీష్ ప్రసాద్,రాజేష్.మరియు అద్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ,వై ధర్మరాజు దివ్య, కమల,రామలక్ష్మి, కళావతి, పైడమ్మ హాజరయ్యారు.

# ఘనంగా చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు

– తుమ్మలపల్లి రమేష్

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గండేపల్లి మండలం జెడ్ రాగంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ జన సైనికులతో కలిసి ప్రభుత్వ హాస్పిటల్‌లో గల రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ తెలుగు యువతను సేవాభావం వైపు నడిపి, సేవా కార్యక్రమాల ద్వారా అనేక మంది ప్రజలకు రక్తదానం,నేత్రదానం చేసినటువంటి సేవా ప్రదాత,చిత్ర రంగంలో తన పేరును చెరగని అక్షరాలతో లిఖించిన నట శిఖరం మెగాస్టార్ చిరంజీవి అని,వారి జన్మదినం సందర్భంగా వారి అభిమానులుగా మేము కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఎన్నో కోట్ల మంది యువత హృదయాలలో చెరగని ఒక చిహ్నం చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ



సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్, ఎంపీటీసీ దొడ్డ శ్రీను, మరిసే రామకృష్ణ, మాదారపు వీరబాబు, గోకేడ ప్రసాద్, పాఠంశెట్టి రమేష్, గంధం శ్రీను, అంకం ఓం కృష్ణ, పులి ప్రసాద్, జుత్తుగ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# అవంతి నగర్ ఐరన్ బ్రిడ్జికి అన్నీ కష్టాలే





**– ఆదమరిస్తే అంతే సంగతి సంగతి – కన్నం పడ్డ ఐరన్ బ్రిడ్జి**
**– వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు**

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** తిమ్మాపురం గ్రామపంచాయతీ శివారుగా ఉన్న అవంతి నగర్ పేట కాలువ గట్టున అపార్ట్మెంట్ వాసులు సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్న ఐరన్ బ్రిడ్జి రోజురోజుకు శిథిలావస్థకు చేరుకుంది. ముఖ్యంగా వర్షాకాలంలో అటు నుంచి రమణయ్య పేట ఐశ్వర్యాంబిక గుడికి వెళ్లే వాహనదారులకు ఈ బ్రిడ్జి ఎంతో ఉపయోగకరంగా ఉండేది. ఎందుకంటే ఈ బ్రిడ్జి వైపుగా కాలనీలోని ఉద్యోగస్తులు, రిటైర్డ్ పోలీస్ ఉద్యోగులు, అక్కడ పూరిగుడిసెల్లో వున్న ప్రజలకు ఇదే దగ్గర దారి మార్గం, ఈ బ్రిడ్జి నిర్మాణ విషయంలో పాలకులు ఎంతమంది మారినా గత 15 సంవత్సరాలుగా నేటికీ ప్రభుత్వం నుంచి బ్రిడ్జి నిర్మాణానికి అనుమతుల రాకపోవడం, అప్పటి అవంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రజా ప్రతినిధులను ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. దానికి తోడు ఇటీవల సొంత ఖర్చులతో అపార్ట్మెంట్ వాసులు వేసుకున్న ఈ బ్రిడ్జికి కన్నం పడడంతో అటుగా వెళుతున్న వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు పడవలసి వస్తుంది, అంతేకాకుండా రాత్రిపూట విద్యుత్తు లైట్లు లేకపోవడం వలన ఇటుగా ప్రయాణం చేస్తే ఆదమరిస్తే అంతే సంగతి అన్నట్లుగా వుంది. ఇప్పటికైనా అభివృద్ధి పథంలో దూసుకువెళుతున్న తిమ్మాపురం గ్రామపంచాయతీకి సంబంధించిన ఈ బ్రిడ్జి నిర్మాణం కూటమి ప్రభుత్వంలోనైనా నిర్మిస్తే అవంతినగర్ వాసులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని కాలనీవాసులు కోరుచున్నారు.

## జాతీయ స్థాయి యూత్ రెడ్ క్రాస్ శిక్షణా శిబిరానికి ఎంపికైన ఆదిత్య డిగ్రీ విద్యార్థులు

**– శిబిరానికి ఎంపికైన వైఆర్‌సి వింగ్ విద్యార్థులను అభినందించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల యూత్ రెడ్ కలర్స్ వింగ్ వాలంటీర్లు జాతీయ స్థాయి యూత్ రెడ్ క్రాస్ శిక్షణా శిబిరానికి ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి శిక్షణ శిబిరానికి ఆదిత్య డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ రింగ్ విద్యార్థులు ఎంపికయ్యారు. యూత్ రెడ్ క్రాస్ జాతీయస్థాయి శిక్షణా శిబిరం ఈనెల 22వ తేదీ నుండి28 వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలో గల కురుక్షేత్రలో జరుగుతుంది. ఈ శిబిరానికి ఆదిత్య డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాసింగ్ విద్యార్థులు ఎం రాహుల్ కుమార్, వి సంతోష్ కుమార్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కాకినాడ రెడ్ క్రాస్ సంస్థ నిర్వహిస్తున్న విభిన్నమైన ప్రత్యేక కార్యక్రమాల గురించి జాతీయస్థాయి సమావేశంలో మాట్లాడేందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. తమ విద్యార్థులను ఎంపిక చేసినందుకు ఐ ఆర్ సి ఎస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావుకు, కాకినాడ ఐ ఆర్ సి ఎస్ వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు శిక్షణ కాలంలో విషయాలు నేర్చుకుని తదుపరి అనేక సేవా కార్యక్రమా లను నిర్వహించాలని తెలిపారు. శిక్షణకు ఎంపికైన యూత్ రెడ్ క్రాస్ వింగ్ విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్ల మిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగు ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఐఆర్‌సి ఎస్‌నోడల్‌ఆఫీసర్‌టీతేజేశ్వరరావు,డి.అశ్విని అభినందించారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రతీ ఒక్కరూ సమాచార హక్కుచట్టంపై అవగాహన కలిగి ఉండాలని, సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ డి.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ కమిటి సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ పౌరులు అడిగిన సమాచారం నిర్ణీత సమయంలో వెంటనే సిబ్బంది అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్‌ఛైర్మన్ మాదిరెడ్డి చంద్రశేఖర్, కమిటి సభ్యులు గుత్తుల సూర్యావతి, గాధంశెట్టి శ్రీనివాస్, గురజారపు దుర్గాభవాని, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ తుమ్మల వెంకట్, సూపర్‌వైజర్ తోట శ్రీదేవి, యుడిసి కె.వి.సత్యనారాయణ, ట్రేడర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ దేవస్థానం నందు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**– అమ్మవారిని దర్శించుకున్న తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఉదయం 9 గంటలకు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ పర్యవేక్షణలో వేదపం డితులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, పట్టణ, పరిసర గ్రామాల వేలాది సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం తరపున భక్తులకు లక్ష్మీదేవి రూపులు, జాకెట్ ముక్కలు, గాజులు, తీర్థ ప్రసాదాలు అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలిటీ క్లినిక్‌లో ఈ ఐదు ప్రశ్నలు అడగండి

**– డాక్టర్ అశ్విని వయ్యూరి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** సంతానోత్పత్తి చికిత్సను ప్రారంభించాలనే నిర్ణయం ఒక జీవితాన్ని మార్చడంలో కీలకమైన అడుగు. మీరు ఎంచుకునే క్లినిక్ మీ భద్రత, నమ్మకం మరియు చికిత్స ఫలితాలపై నేరుగా ప్రభావం చూపుతుంది. అందువల్ల చికిత్స మొదలుపెట్టే ముందు ప్రతిరోగితప్పనిసరిగా అడగాల్సిన ఐదు ముఖ్యమైన ప్రశ్నలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

**మీ క్లినిక్ ART చట్టం కింద నమోదు చేయబడిందా?**

ARTచట్టం ప్రకారం భారతదేశంలోని ప్రతీ క్లినిక్ అందులో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ అనేది నియంత్రణ పర్యవేక్షణలో జవాబుదారీతనం, నైతిక ప్రమాణాలు మరియు రికార్డ్–కీపింగ్‌ను నిర్ధారిస్తుంది. ఒక క్లినిక్ నమోదు చేయబడకపోతే, అది చట్టానికి వెలుపల పనిచేస్తూ ఉండవచ్చు–దానిని నివారించండి.

**–మీరు ఏ ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను అనుసరిస్తారు?**

సంతానోత్పత్తి చికిత్సలో స్థిరత్వం అత్యంత ముఖ్యమైనది, ఎందుకంటే ఇందులో గుడ్లు, స్పెర్మ్ మరియు పిండాలను నిర్వహించే సున్నితమైన ప్రక్రియలు ఉంటాయి. అందువల్ల క్లినిక్‌లో అమలు చేస్తున్న ఎస్ఓపీలు మరియు అత్యవసర పరిస్థితుల కోసం సిద్ధం చేసిన ప్రోటోకాల్స్ గురించి తప్పనిసరిగా అడగాలి. స్పష్టమైన మరియు సమగ్రమైన ఎస్ఓపీలతో పనిచేసే క్లినిక్ క్రమపద్ధతిలో నిర్వహణను చూపుతుంది, ఇది తాత్కాలిక లేదా పేలవంగా నడిపే విధానాలతో పోలిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తుందని చూపిస్తుంది.

**–మీరు సమాచార సమ్మతిని ఎలా నిర్వహిస్తారు?**

సమ్మతి అంటే కేవలం సంతకం చేయడం మాత్రమే కాదు రోగులు చికిత్సలో ఉన్న నష్టాలు, ప్రయోజనాలు, సమయపాలన మరియు ఖర్చులను పూర్తిగా అర్థం చేసుకుంటారు. సమ్మతి పత్రాలు రోగి భాషలో స్పష్టంగా ఉండి, క్లినిక్ వాటిని ఓర్పుతో వివరించాలి. పారదర్శకతకు ప్రాధాన్యతనిచ్చే క్లినిక్‌లు ప్రశ్నలను స్వాగతిస్తాయి మరియు రోగులను తొందరపాటు నిర్ణయాలు నుంచి దూరంగా ఉంచుతాయి.

**–మీప్రయోగశాలలోఏభద్రతావ్యవస్థలు ఉన్నాయి?**

సురక్షితమైన ప్రయోగశాల గాలి నాణ్యత, ఉష్ణోగ్రత నియంత్రణ, సంక్రమణ నివారణ మరియు పిండాల నిరంతర పర్యవేక్షణను నిర్ధారిస్తుంది. RI Witness వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలు నమూనా కలయికలను అడ్డుకుంటాయి. భద్రతకు ప్రాధాన్యతనిచ్చే క్లినిక్లు తమ ల్యాబ్ ప్రోటోకాల్స్‌ను బహిరంగంగా పంచుకుంటూ, మీ నమూనాలను అత్యంత జాగ్రత్తతో సంరక్షిస్తామని స్పష్టంగా చూపిస్తాయి.

**–ఫలితాలు మరియు ఖర్చులతో మీరు ఎంత పారదర్శకంగా ఉన్నారు?**

విజయరేట్లను అతిశయోక్తి లేకుండా నిజాయితీగా పంచుకోవడం చాలా ముఖ్యం. దాచిన ఛార్జీలు లేకుండా ఖర్చులను స్పష్టంగా విభజించాలి. ఫలితాలు మరియు ఆర్థిక విషయాల్లో పారదర్శకంగా వ్యవహరించే క్లినిక్‌లు తమ సమగ్రతను ప్రదర్శిస్తాయి, అలాగే రోగులను నిరాశ లేదా ఆర్థిక దోపిడీ నుండి రక్షిస్తాయి.

సంతానోత్పత్తి చికిత్స అనేది కేవలం వైద్య ప్రక్రియల గురించే కాదు ఇది నమ్మకం, నైతిక విలువలు మరియు మనశ్శాంతి గురించినది కూడా. సరైన క్లినిక్ కఠినమైన ప్రశ్నలను స్వాగతించి, వాటికి స్పష్టమైన సమాధానాలు ఇస్తుంది, తద్వారా వారు మీ భద్రతకు మరియు భవిష్యత్తు పట్ల నిబద్ధతగా ఉన్నారని నిరూపిస్తుంది.

# భక్తులకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాటు

**– పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** శ్రావణ శుక్రవారం సందర్భంగా పిఠాపురం పాదగయా క్షేత్రంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పిఠాపురం శాసన సభ్యులు పవన్ కళ్యాణ్ పిఠాపురం ఆడపడుచులకు ఏర్పాటుచేసిన పసుపు, కుంకుమ, చీర పంపిణీ కార్యక్రమం కు గత సంవత్సరం ప్రజల నుంచి వచ్చిన స్పందన మరియు గత ఏర్పాట్లలో లోటుపాట్లను పరిగణలో తీసుకుని జిల్లా కలెక్టర్ సగిలి శాన్ మోహన్, మరియు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ గారి ఉత్తర్వులు మేరకు తగిన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన క్యూలైన్ బారిక్యాడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, సుమారు 200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తుతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం అయినదన్నారు. పోలీసులు ఏర్పాటుచేసిన బందోబస్తు ఏర్పాట్లు పట్ల ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని, శ్రావణ శుక్రవారం వ్రత మరియు చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పిఠాపురం తనతో పాటు పట్టణ ఎస్సై వి. మణికుమార్, పిఠాపురం రూరల్ ఎస్సై ఎస్ కె జానీ భాషా, కొత్తపల్లి ఎస్సై జి. వెంకటేష్, గొల్లప్రోలు ఎస్ ఐ ఎన్. రామకృష్ణ మరియు వారి సిబ్బందినకి పై అధికారులు అభినందనలు తెలియజేయడమైనదన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆటో కార్మికులకు 25 కేజీల బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్




జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో శ్రీ శక్తి ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం 4 మండలాలకు సంబంధించిన 1740 మంది ఆటో కార్మికులకు ఒక్కొక్కరికి 25 కేజీలు బియ్యం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ఆటో కార్మికులకు చిరు సహాయం అందించాలని ఈ కార్యక్రమం తీసుకున్నానని అన్నారు. అదేవిధంగా ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం అందించడమే కాకుండా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో ప్రభుత్వం ద్వారా మూడు సెంట్లు ఇళ్ల స్థలం అందించడం జరుగుతుందన్నారు. ఆటో కార్మికులకు ఆటోలు నిలుపుదల చేసుకునేందుకు స్థలం, ఆఫీసు ఏర్పాటు చేసుకోవడానికి కూడా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈరోజు జ్యోతుల నవీన్ ఇస్తున్న ఈ సాయం తాత్కాలిక ఉపశమనం అని మీకు ప్రభుత్వ ద్వారా మీ సమస్యలను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా మీకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగ్గంపేట గోకవరం రోడ్డులోని మినీ ఇండస్ట్రియల్ పార్కులో అర్హులైన వారికి ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తానని నీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ముందుంటానని ఎమ్మెల్యే నెహ్రూ హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఆటో వద్దకు వెళ్లి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, జీను మణిబాబు, పో తుల మోహనరావు, మారిశెట్టి భద్రం, వీరం రెడ్డి కాశి బాబు, పిల్ల చంటిబాబు పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, సొసైటీ చైర్మన్ లు, క్లస్టర్ ఇన్చార్జులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ మెకానికల్ విద్యార్థులు పరిశ్రమల సందర్శన




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యాలయం, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, విద్యార్థులకు పరిశ్రమ పరిజ్ఞానం అందించేందుకు, విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ (ఏపిఎంటిజెడ్) పరిశ్రమ సందర్శన విజయవంతంగా నిర్వహించి నట్లు డిప్యూటీ ప్రో. ఛాన్సలర్. డా.మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో మొత్తం 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారితో పాటు అధ్యాపకులు జె.డి. వెంకటేష్ మరియు డా.డి.రాంబాబు ఉన్నారు.ఈ పరిశ్రమా పర్యటన ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, తయారీ విధానాలు మరియు పరిశ్రమ అవసరాలపై విలువైన ప్రత్యక్ష జ్ఞానం పొందారు.ఈ పర్యటన విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ విభాగం తరపున విభాగాధిపతి డా.భీమేష్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ పరిశ్రామల సందర్శన ఎంతో విజ్ఞదాయకంగా పలప్రదంగా ముగిసిందని ఎన్నో విషయాలు ప్రత్యక్షంగా తెలుసుకోడానికి దోహదపడిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## పేద విద్యార్థుల కళ్ళల్లో 'ఆనందం'

**– డిగ్రీ కళాశాల సాధించిన అయితాబత్తుల**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో అధిక ఫీజులతో నలిగిపోతున్న పేదల విద్యార్థులకు ఊరట లభించింది. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు దశాబ్ద కాలంగా కంటున్న కలకు ప్రతిరూపం ఏర్పడింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేస్తూ కార్యదర్శి కోనా శశిధర్ ఉత్తర్వులు జారీ చేసారు. జిఓ ఎంఎస్ 64 విడుదల చేశారు. అమలాపురానికి డిగ్రీ కళాశాల సాధించాలని ఎమ్మెల్యే ఆనందరావు 2014లో ప్రయత్నం చేశారు. ఆ తదుపరి మాజీ మంత్రి విశ్వరూప్ ఎటువంటి ప్రయత్నం చేయలేదు. 2024లో ఎమ్మెల్యే అయిన నాటి నుంచి ఆనందరావు పట్టువదలను ప్రయత్నం చేశారు. మంత్రి లోకేష్‌కు అమలాపురంలో ఉన్న పరిస్థితులు వివరించి డిగ్రీ కళాశాల సాధనలో ఎనలేని కృషి చేశారు. ఈ కళాశాలను పేరూరు హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్మించనున్నారు.

## నిర్వాసితులకు స్థలాలు కేటాయించండి

**– కలెక్టర్‌ను కోరిన టిడిపి నాయకులు**



**కూనవరం, మేజర్ న్యూస్ :** వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ని కలిసిన టిడిపి బృందం నిర్వాసితులకు వారు కోరుకున్న చోట స్థలాలు కేటాయించాలని తిరువూరు ప్రాంతంలో స్థలాన్ని ఎంపిక చేసుకుంటామని వీఆర్‌పురం, కూనవరం మండలాలకు చెందిన టిడిపి నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ సుముఖంగా స్పందించినట్లు టిడిపి నాయకులు వీఆర్‌పురం జడ్పిటిసి రంగారెడ్డి చలకాని ఉమామహేశ్వరరావు బొర్రా నరసింహారావు తెలిపారు.

## వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

**– ఎస్ఐ నరసింహామూర్తి**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలు, మండపాలు ఏర్పాటు,నిమజ్జనంకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవా లని స్థానిక ఎస్ఐ నరసింహామూర్తి అన్నారు. అనుమతులకు ఎటువంటి రుసుము చెల్లించకుండా గణేష్ ఉత్సవ్ డాట్ ఎన్ ఈ టి సైట్‌లో లాగిన్ అయ్యి వివరాలు నమోదు చేసిఉచితంగా పర్మిషన్ పొందవచ్చు అని ఎస్ ఐ తెలిపారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలలో చవితి మండపాలకు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు.